సాక్షి 24|7
హైదరాబాద్ మంగళవారం 9-9-2014

09-09-2014

# హిందీ భాషాభివృద్ధికి కృషి చేయాలి

నిజాంపేట: హిందీ భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేంద్ర భూ విజ్ఞాన, శాస్త్ర, సాంకేతిక శాఖల సలహాదారుడు డాక్టర్ డి.డి ఓజా అన్నారు. హిందీ భాష వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం ఇన్‌కాయిస్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. అధికారిక భాష అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సెంట్రల్ యూనివర్సిటీ హిందీ విభాగాధిపతి డాక్టర్ రవిరంజన్, ఎస్ఎస్‌సీ షెనాయ్, డిప్యూటీ సీఏఓ కేకేవీ చారి, హిందీ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, డాక్టర్ సత్యప్రకాశ్, డాక్టర్ సుప్రీత్, ఆర్. వెంకటేష్, సెల్వా, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



**జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ ఓజా**